క్లుప్తంగా

ఇంటింటికీ మొక్కల పంపిణీ

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. గాంధీ పార్కులో ఏర్పాటు చేయనున్న గాంధీ విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో బ్యాంకర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో 15రోజుల పాటు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్లు ఎనబోయిన ఆంజనేయులు, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, అంజమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో వయోవృద్ధుల దినోత్సవం



వృద్ధులను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

గుండాల : మండలంలోని అనంతారం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. వృద్ధులకు హెల్ప్ లైన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రజనీకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాభేగం, అంగన్‌వాడి టీచర్లు స్వప్న, రేణుక, ఉప్పలమ్మ, పంచాయతీ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

వలిగొండ : విధిగా పిల్లలకు టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ద్, డాక్టర్ జ్యోతి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంట చేల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామంలోని పత్తి, వరి చేలను మంగళవారం భువనగిరి ఏడీఏ వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. ఆయన వెంట ఏఓ పావని, ఏఈఓలు సైదులు, శివకుమార్, నవీన్, స్వప్నిక, సోమప్ప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు



వలిగొండ : సభ్యత్వం అందజేస్తున్న బీజేపీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వావిళ్లపల్లి, చిల్లాపురం గ్రామాల్లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నర్సింహ, వంగ రి రఘు, దాసోజు వెంకటాచారి, జక్కర్తి భిక్షం , గిరిబాబు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, మాధవి, మందుల లక్ష్మీ, లోడే లింగస్వామి, బచ్చు శ్రీనివాస్, దయ్యాల వెంకటేశం , మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, చిన్నం అంజమ్మ, రంజిత్ రెడ్డి, కీర్తి వెంకటేశం, రేగూరి అమర్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

భువనగిరి రూరల్ : మండలంలోని కూనూరు గ్రామాన్ని మంగళవారం జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సందర్శించారు. గ్రామంలోని మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు సింధూజ, ఇంద్రాణి, మహేశ్వరి, సాయి నిఖిత, గౌతమి పాల్గొన్నారు.

నిధులున్నా.. పనులు సున్నా

- ముందుకు సాగని గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు
- అసంపూర్తి పనులతో ఇబ్బందులు



సారగండ్లగూడెంలో పునాది దశలో నిలిచిన పంచాయతీ భవన నిర్మాణ పనులు

ఆత్మకూరు(ఎం): అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నచందంగా తయారైంది మండలంలోని పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిస్థితి. మండల పరిధిలోని తొమ్మిది గ్రామాల్లో నూతనంగా పంచాయతీ భవనాలను నిర్మించడానికి నిధులు మంజూరయ్యాయి. అయినా కొన్ని గ్రామాల్లో భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతుండగా.. మరికొన్ని గ్రామాల్లో పనులు నేటికి మొదలు పెట్టలేదు. మండలంలోని మండలంలోని మోదుగు కుంట, రాఘవాపురం, పల్లెపహడ్, పారుపల్లి, టి. రేపాక, పోతిరెడ్డిపల్లి, సారగండ్లగూడెం, కొరటికల్, పుల్లాయిగూడెం గ్రామాల్లోని పంచాయతీ భవనాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో గత ప్రభుత్వం ఆయా గ్రామాల్లో అన్ని హంగులతో నూతన భవనాలను నిర్మించడానికి ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 20లక్షలు మంజూరు చేసింది. నిధులు మంజూరై ఏడాది కావస్తున్న అధికారుల అలసత్వంతో గ్రామాల్లో భవన నిర్మాణ పనులు ముందుకు సాగకపోగా మరికొన్ని చోట్ల పనులు మొదలుపెట్ట లేకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి.

అసంపూర్తిగా పనులు..

గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు మంజూరు అయిన తొమ్మిది గ్రామాల్లో ఒక్క రాఘవాపురం, మొదుగుకుంట గ్రామాల్లోనే భవనాలను పూర్తి చేశారు. పల్లెపహడ్‌లో ఇటీవలే నిర్మాణ పనులు మొదలు పెట్టారు. పారుపల్లి, టి. రేపాక, పోతిరెడ్డి పల్లి, కొరటికల్, పుల్లాయిగూడెంలో పనులు మొదలు పెట్టలేదు. సారగండ్లగూడెంలో పునాది దశలోనే భవన నిర్మాణ పనులను నిలిపివేశారు. బిల్లులు సకాలంలో రావడం లేదన్న సాకుతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణాలు పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

పనులు నిలిచిపోయాయి



“గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. ఏడాది క్రితం పనులు ప్రారంభించారు. పునాది దశలోనే పనులు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలి.

– కల్వల అంజయ్య, సారగండ్లగూడెం

త్వరలో పనులు పూర్తి చేయిస్తాం



“మండలంలో ఇప్పటి వరకు రెండు గ్రామాల్లో భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పోతిరెడ్డిపల్లి, కొరటికల్‌లో పాత పంచాయతీలను కూలగొట్టాల్సి ఉంది. త్వరలో అన్ని సమస్యలను పరిష్కరించి నిర్మాణ పనులు పూర్తి చేయిస్తాం.

– సునీత, పీఆర్ ఏఈ, ఆత్మకూరు(ఎం)

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించాలి



మాట్లాడుతున్న గడ్డం వెంకటేశం

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన డీవైఎఫ్ఐ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈనెల 23న నిర్వహించనున్న ప్రజాభిసేకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ సుభాష్‌సెంటర్‌లో అదానీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహాసభలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శానగొండ రామచంద్రం, కార్యదర్శిగా మెట్టు శ్రవన్‌కుమార్ ఎన్నికయ్యారు. సమావేశంలో నాగటి ఉపేందర్, ఆవనగంటి హరీష్, వేముల సైదులు, మునుకుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్, తాటిపాముల నవీన్, బొడిగె వెంకటేశం, శానగొండ రాము, పల్లె లింగస్వామి, బి.రామచంద్రం, ఎండీ ఖలీముద్దిన్, హరీష్, మహేష్, అనిల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన ఎన్నికల విధుల డైరీలు



జెడ్పీ కార్యాలయంలో భద్రపరిచిన డైరీలు

భువనగిరిటౌన్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటరు తుది జాబితా ఇటీవల వెల్లడైంది. ఈనేపథ్యంలో ఎన్నికల సమయంలో సిబ్బంది నిర్వహించే విధులకు సంబంధించిన డైరీలను రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కేంద్రాలకు పంపిణీ చేసింది. పీఓలకు, ఏపీఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో వీటిని అందజేయనున్నారు. పోలింగ్ బూత్‌లలో నిర్వహించాల్సి న విధులు, పంచాయతీరాజ్ చట్టం అంశాలను అందులో పొందుపరిచారు.

నేడు మాంసం విక్రయించొద్దని నోటీసులు

భువనగిరిటౌన్ : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మాంసం విక్రయించొద్దని పట్టణంలోని పలు మాంసం దుకాణదారులకు మంగళవారం మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు వైన్స్‌లు బంద్

భువనగిరి క్రైమ్ : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని వైన్స్‌లు, బార్‌లు, కల్లు డిపోలు బంద్ చేసి ఉంటాయని ఎక్సైజ్ సీఐ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు పాటించకుండా ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



మొక్క నాటుతున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

బొమ్మలరామారం : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండల కేంద్రంతో పాటు రామస్వామి తండాలో గల ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాలన పరీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రి విక్రమ్, ఎంఈఓ రోజారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు



మోత్కూరు : నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఏఈఓలు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో సమావేశానికి ఏఈఓలు నల్ల బ్యాడ్జీ లు ధరించి హాజరయ్యారు. తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇటీవల తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు ముప్పిడి అశోక్, అంబటి వేణు పాల్గొన్నారు.

వలిగొండ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఈఓలు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన డిజిటల్ సర్వే విధుల నుంచి తప్పించి పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. నిరసనలో మండలంలోని ఏఈఓలు పాల్గొన్నారు.

సురక్షిత నీటిని అందించాలి



మాట్లాడుతున్న కృష్ణయ్య

ఆత్మకూరు(ఎం): గ్రామ ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వై. కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ(ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మంచినీటి సహాయకులు మెకానిక్‌లపై ఆధారపడకుండా స్వయంగా రిపేరు పనులను నేర్చుకోవాలని సూచించారు. మెకానిక్ పనులు వస్తే గ్రామాల్లో నీటి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆర్. సునంద, డీఈ అరుణ, ఎంపీడీఓ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పూర్తి స్థాయి కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లను నియమించాలి

మోత్కూరు : పూర్తి స్థాయి మున్సిపల్ కమిషనర్‌ను, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల నరేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్‌లు మంగళవారం హైదరాబాద్‌లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ రోడ్డు విస్తరణ పనులను ఇష్టానుసారంగా చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులపై విచారణ చేయించాలని వినతిపత్రంలో కోరారు.

ఇసుక డంపులు సీజ్

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఆర్ఐ నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను డంప్ చేస్తే చర్య తీసుకుంటామన్నారు.

విద్యార్థినికి అభినందన

బీబీనగర్: మండలంలోని గురుకుల మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థి దేవళ్ల హర్షిత ఆగ్రాలోని ఆర్మీ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన పారాబేసిక్ కోర్సు పూర్తి చేసి పారాషూట్ జంపింగ్స్‌లలో విజయం సాధించింది. మంగళవారం కలెక్టర్ హనుమంతు జడంగే తన కార్యాలయంలో ఆమెను అభినందించి సన్మానించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ నిరూప, వైస్ ప్రిన్సిపల్ రూప , ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని బ్రహ్మంగారి దేవాలయం ప్రహరీ వెంట అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణా లను తొలగించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు మంగళవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలోజు గోవిందచారి, ఎం.శ్రీనివాసచారి, ఆర్.కృష్ణాచారి, పరిపూర్ణాచారి, మాధవచారి, ఆర్. గిరిచారి, అనంతచారి, పి.గిరిచారి, వెంకటాచారి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కంకర మిల్లులపై చర్యలు తీసుకోవాలి

బొమ్మలరామారం : నిబంధనలు పాటించని కంకర మిల్లులపై చర్యలు తీసుకోవాలని ప్రజా పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీస శ్రీనివాస్, మైలారం జంగయ్యలు మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్,బాల్‌రాజ్, మైలారం సుదర్శన్ పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు

బొమ్మలరామారం: మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ రోజారాణి బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో రాణించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

వైద్య సిబ్బందికి చీరలు పంపిణీ

వలిగొండ : మండలంలోని వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ఆమె తండ్రి దాసరి నందం జ్ఞాపకార్థం మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు.

దేవీ శరన్నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దుర్గాదేవి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్ఐ వంశీగౌడ్, ఏఎస్ఐ శంకర్ నాయక్, సైదిరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ యాదగిరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేటీఆర్ వాహనాన్ని అడ్డుకోవడం తగదు

మోత్కూరు : హైడ్రా బాధితులకు కలవడానికి వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌ను ముషీరాబాద్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ మా జీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడా రు. ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రజలే అడుగడుగునా అడ్డగించి ప్రశ్నించే రోజులు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం డ్రామాలాడుతుందని విమర్శించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, బయ్యని పిచ్చయ్య, నాయకులు రాంపాక నాగయ్య, మర్రి అనిల్‌కుమార్, క్రాంతికుమార్‌రెడ్డి, విష్ణుమూర్తి, కూరెళ్ల రమేష్, మొరిగాల వెంకన్న తదితరులున్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో బతుకమ్మ సంబరాలు



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్ ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కోమటిరెడ్డి లక్ష్మి



భువనగిరి : జీనియస్ హైస్కూల్లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మలతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినులు



ఆలేరురూరల్ : రామకృష్ణ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



రామన్నపేట : బతుకమ్మలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



గుండాల : బతుకమ్మలతో సీతారాంపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాజాపేట : బతుకమ్మలతో కుర్రారం అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులు



ఆత్మకూరు(ఎం) : బ్రిలియంట్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



వలిగొండ : శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



అడ్డగూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



బీబీనగర్ : లిటిల్‌బర్డ్స్ హైస్కూల్‌లో ..



భువనగిరి : నవభారత్ డిగ్రీ కళాశాలలో..



చౌటుప్పల్ : కృష్ణవేణి స్కూల్‌లో..

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. మంగళవారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల అధ్యక్షుడు దూపటి వెంకటేష్, సత్యరాజయ్య, రాజు, బుగ్గ ఎర్రయ్య, నర్సయ్య, మల్లేష్, నగేష్, నరేందర్, శ్రీకాంత్, ప్రశాంత్, లక్ష్మి, కళమ్మ పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



మోత్కూరు : మాట్లాడుతున్న బొల్లు యాదగిరి

మోత్కూరు : ఎలాంటి షరతులు లేకుండా రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో మంగళవారం సీపీఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, శాంతికుమార్, రాచకొండ కనకయ్య, యాదయ్య, నాగరాజు, నారాయణ, సోమయ్య, బండి రవి పాల్గొన్నారు.

రైతు భరోసాను అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆత్మకూరు(ఎం) సీపీఎం గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్య, సహాయ కార్యదర్శిగా కందడి వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా రచ్చ భిక్షపతి, రచ్చ రమేష్, రాగటి ఆదినారాయణను ఎన్నుకున్నారు. చెరుకు మల్లేశం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని ప్రొద్దటూరులో నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన గ్రామ కార్యదర్శిగా పలుసం లింగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, ఏలే కృష్ణ, చీర్క శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్ , దుబ్బ లింగం, పలుసం లింగం, గోలనుకొండోజు స్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన షేర్ మోసిన్ పాషా ఇటీవల ఇటీవల మృతి చెందాడు. పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 17వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మంపాటి పరమేష్, మల్లేష్, సోమన్న, సుదర్శన్, సోమయ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటకు చెందిన దుంప పూలమ్మ మంగళవారం మృతి చెందారు. కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5వేల ఆర్థికసాయాన్ని బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు.

యువతి అదృశ్యం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో యువతి అదృశ్యమైంది. ఈ ఘటన గత నెల 29న చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులో కి వచ్చింది. సంఘటనకు సంబంధించిన వివరాలను మంగళవారం సీఐ మన్మథకుమార్ వెల్లడించారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన కాసాని వేరబాబు చౌటుప్పల్‌లోని దివీస్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఖమ్మం జిల్లా కొనిజెర్ల మండలం పాతకాసారం గ్రామానికి యువతి(18)తో గత ఆగస్టు నెలలో వేరబాబు వివాహం జరిగింది. వీరు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. అక్కడి నుంచే వేరబాబు కంపెనీకి వెళ్తుంటాడు. భార్య తన నాయనమ్మ పర్సబోయిన గోపమ్మతో కలిసి ఇంట్లో ఉంటోంది. ఈ క్రమంలో గత నెల 29న వేరబాబు ఉదయం డ్యూటీకి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన భార్య కనిపించలేదు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి: పట్టణ కేంద్రంలో మంగళవారం భారతీయ కిసాన్‌సంఘ్ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పోకల యాదగిరి, ఉపాధ్యక్షులుగా వంచ వీరారెడ్డి, జంగిటి కైలాసం, ప్రధాన కార్యదర్శిగా కాటం అయిలేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా తునికి నరేందర్, పిట్టల జయరాములు, కోశాధికారిగా వంగేటి అంజిరెడ్డి, సభ్యులుగా లత, సుదీర్‌రెడ్డి, ప్రసాద్, చంద్రబానునాయక్, వెంకటేష్, దేవేందర్, జంగయ్యలను ఎన్నుకున్నారు. సమావేశంలో వెంకన్న, జనార్దన్‌రెడ్డి, రవీందర్, జంగయ్య పాల్గొన్నారు.